# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 272 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 28 సెప్టెంబర్ 2025


## మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు




## వరంగల్‌లో ముస్లిం ఐక్యత ఉద్యమం




# టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

## 36 మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు

- మృతుల్లో ఆరుగురు చిన్నారులు ఉన్నట్లు గుర్తింపు
- క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు
- ఘటనపై సిఎం స్టాలిన్ ఆగ్రహం..సహాయక చర్యలకు ఆదేశం
- ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి






# 16న ప్రధాని మోడీ రాక

## - కర్నూలులో జిఎస్టీపై ర్యాలీ

**అమరావతి,సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. శ్రీశైలం మల్లికార్జునస్వామిని ఆయన దర్శించుకోనున్నారు. కర్నూలులో మోదీతో కలిసి కూటమి నేతల రోడ్‌షో ఉండనుంది. జీఎస్టీ సంస్కరణలపై మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు మోదీ పర్యటన వివరాలను మంత్రి నారా లోకేశ్ శాసనమండలి లాబీలో మంత్రులు, ఎమ్మెల్సీల వద్ద ప్రస్తావించారు.

# హైదరాబాద్ వరద బాధితులకు అండ

## జనసేన కార్యకర్తలకు పవన్ ఆదేశం






# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ


- పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక
- గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వరద
- మూసీ ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన
- ఎంజిబిఎస్ సందర్శించి పరిస్థితిపై ఆరా



**హైదరాబాద్, సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో మూసీనది ఉధృతంగా ప్రవహిస్తున్నది. హిమాయత్‌సాగర్ గేట్లు- ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. దీంతో బాపూఘాట్ నుంచి దిగువ ప్రాంతాలను వరద ముంచెత్తింది. పురానాపూల్ వద్ద 13 అడుగుల మేర ప్రమాదకరంగా మూసీ ప్రవహిస్తున్నది. ఎంజీబీఎస్‌ను వరద చుట్టుముట్టింది. బస్టాండ్ లోపలికి వెళ్లే రెండు బ్రిడ్జిలపై నుంచి వరద ప్రవహించింది. బస్టాండ్‌లో ప్లాట్‌ఫామ్‌లు వరద నీటితో మునిగిపోయాయి. చాదర్‌ఘాట్ లోయర్ బ్రిడ్జి పైనుంచి మూసీ వరద ప్రవహిస్తున్నది. ముసారంబాగ్ బ్రిడ్జి పైనుంచి మిగతా2లో...

# ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

- ఓట్ చోరీపై గ్రామాల్లో సంతకాల సేకరణ
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, 27(పిసిడబ్ల్యూ న్యూస్):** ఓటు చోరీతోనే మూడోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చారని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అదే ఓటు చోరీతో మూడోసారి కూడా ప్రధాని కాగలిగారని, ఓటుచోరీ జరిగిందనడానికి మిగతా2లో...

# బిసి రిజర్వేషన్లపై జివో

## - హైకోర్టులో విచారణ







# తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

- ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయి
- ప్రపంచ నగరాలతో పోటీపడుతున్న హైదరాబాద్
- టూరిజం కంక్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

# తెలంగాణలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

- నగర పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్
- హోంశాఖ ప్రత్యేక కార్యదర్శిగా సివి ఆనంద్
- ఆర్టీసీ ఎండిగా నాగిరెడ్డి నియామకం




# కుట్రపూరిత చర్యలతోనే ఎంజిబిఎస్ మునక

- వరద ప్రమాదం ఉన్నా వదలని జంటజలాశయాల నీరు
- పరివాహక ప్రజలను భయానికి గురిచేసేందుకు గేట్లు ఎత్తివేత
- మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డి పథకం ప్రకారమే ఎంజీబీఎస్‌ను ముంచారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. మూసీ ప్రాజెక్టు కోసమే సీఎం కిరాతకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడు తూ.. వరద హెచ్చరికలు ఉన్నా జలాశయాల నుంచి నీరు విడుదల చేయలేదని, ఉద్దేశ పూర్వకంగానే జంట జలాశయాల నుంచి నీరు వదల్లేదని ఆక్షేపించారు. మూసీ ప్రాంత వాసులను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు తెరిచారని విమర్శించారు. ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎంజీ బస్టాండ్ ఎందుకు మునిగిందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇకపోతే ఏ వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బాకీ పడ్డదో.. రేవంత్ సర్కార్‌ను నిలదీసి అడిగేందుకే ఈ బాకీ కార్డులకు రూపకల్పన చేశామని బీఆర్‌ఎస్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర స్థాయి నాయకుల నుండి క్షేత్ర స్థాయి నాయకుల వరకు, అందరం రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఈ బాకీ కార్డులను తీసుకెళ్లి ఇస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల చేసిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి, ప్రజలను చైతన్య పరిచేందుకు ఈ బాకీ కార్డుల ద్వారా వినూత్న నిరసన కార్యక్రమం, ప్రచారం చేపట్టినట్లు- పేర్కొన్నారు. 100 రోజులు కాదు 700 రోజులైనా హామీలు అమలు చేయడం లేదు. వివిధ వర్గాలకు ఎంత బాకీ ఉన్నారో ఇందులో వివరించాం. 8 లక్షల పెండ్లిలు అయ్యాయి.. ఇప్పటి వరకు తులం బంగారం జాడనే లేదు. తొలి కేబినెట్ సమావేశంలోనే దీనిపై హామీ చట్టం తెస్తామన్నారు. కానీ ఆ ఊసే లేదన్నారు కేటీఆర్. మిగతా2లో...

# సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

- ఇంగ్లీష్ ఒక్కటే ఉంటే ఉద్యోగం రాదు
- యువతలో స్కిల్స్ కోసమే టాటా కన్సల్టెన్సీతో చర్చలు
- వారి సహకారంతోనే ఎటిసి సెంటర్లు ఏర్పాటు
- స్కిల్ ఉంటే జపాన్, జర్మనీల్లో ఉద్యోగావకాశాలు
- మల్లేపల్లి ఎటిసి సెంటర్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్





**హైదరాబాద్, 27(పిసిడబ్ల్యూ న్యూస్):**

కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగా లు వస్తాయని అనుకోవద్దని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ.3.50 లక్షలు జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈరోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు.

మిగతా2లో...

# హైదరాబాద్ వరద బాధితులకు అండ

**● జనసేన కార్యకర్తలకు పవన్ ఆదేశం**

**హైదరాబాద్, 27(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవాలని అభిమానులకు ఏపీ డిప్యూటీ- సీఎం, సినీనటుడు పవన్ కల్యాణ్ సూచించారు. జనసేన తెలంగాణ నాయకులు, శ్రేణులకు ఈమేరకు దిశానిర్దేశం చేశారు. వరద బాధితులకు ధైర్యం చెప్పి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. మూసీ వరద కారణంగా ఎంజీబీఎస్‌తో పాటు- పరిసరాలు నీటమునిగాయని పేర్కొన్నారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందని వివరించారు. ప్రభుత్వ సూచనలు, వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచించారు

# తెలంగాణలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో భారీగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. ఆర్టీసీ ఎండిగా ఉన్న సజ్జన్నార్ తిరిగి నగర కమిషనర్‌గా నియమితులు అయ్యారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, ఫౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ అదనపు డిజీగా అనిల్ కుమార్, మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహాన్, విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్ హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జి. వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా రవి గుప్తా నియమితులయ్యారు. తెలంగాణ డీజీపీగా ఇప్పటికే బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అయితే, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు ఇటీవల వివాదాస్పదంగా మారింది. దీంతో అతడిపై తాజాగా బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్‌గా హరితను నియమించారు. ఇక, హైదరాబాద్ సీపీగా పని చేసిన సివిఆనంద్‌ను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. అతడికి హోంశాఖ సెక్రెటరీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# కుట్రపూరిత చర్యలతోనే ఎంజిబిఎస్ మునక

**(మొదటి పేజీ తరువాయి)**

అంగ వస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయింది అన్నట్టు పాలన ఉందన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ లేదు. కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు, ఆటో అన్నలకు దాదాపు రూ.24 వేలు, మహిళలకు నెలకు రూ.2500.. పెళ్లైన ఆడబిడ్డలకు తులం బంగారం, వృద్ధులకు నెలకు రూ.4 వేలు, చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందన్నారు.చాలా మందికి గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇవ్వడం లేదు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు.. ఉద్యమకారులకు 250 చ.గజాల స్థలం జాడే లేదు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఊసే లేదు. ఇలా తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలకు, ఈ కాంగ్రెస్ పడిన బాకీని తెలుపుతాం. మా మీద కేసులు పెట్టిన భయపడం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

# బిసి రిజర్వేషన్లపై జివో..హైకోర్టులో విచారణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీ రిజర్వేషన్ జీవో పై దాఖలైన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు శనివారం విచారణ జరిగింది. పిటిషనర్ తరపున న్యాయవాది మయూర్ రెడ్డి వాదనలు వినిపించారు . అయితే, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున వర్చువల్‌గా అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సెక్షన్ 286 కింద 50శాతం మించరాదని పిటిషనర్స్ వాదించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు కూడా ఉన్నాయని న్యాయవాది మయూర్ రెడ్డి గుర్తుచేశారు. కాగా, అసెంబ్లీలో బీసీ బిల్ కోసం తీర్మానం చేశామని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. గవర్నర్ దగ్గర బిల్ పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ తీర్మానం ఫైనల్ చేసిందని.. అసెంబ్లీకి ఆ అధికారం ఉందని ఏజీ ఉద్ఘాటించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరపాలని ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి అవసరం లేదని ఏజీ స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఏజీకి 15 నిమిషాలు సమయం ఇచ్చింది హైకోర్టు. ప్రభుత్వం నిర్ణయం చెప్పాలని ఆదేశించింది. అక్టోబర్ 8వ తేదీ వరకు ఎన్నికలు నోటిఫికేషన్ ఇచ్చిన మెరిట్ ప్రకారం కేసు విచారిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది.

# ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

**(మొదటి పేజీ తరువాయి)**

ఇదే నిదర్శనమన్నారు. ఓటుచోరీని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బయటపెట్టారని చెప్పుకొచ్చారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు- చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ తాను సంతకం పెడుతున్నానని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కనీసం వందకి తగ్గకుండా సంతకాలను టీ-పీసీసీ చేపడుతుందని తెలిపారు. ఓట్ చోరీకి బీజేపీ పాల్పడిందని ఆరోపించారు. ఇవా(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఓటు- చోరీతోనే తెలంగాణలో బీజేపీ 8 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచారని తాను పాదయాత్రలో చెప్పానని అన్నారు. ఓటు- చోరీపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకు ఎందుకు స్పందించ లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంపీ ఈటల రాజేందర్ మూడు లక్షల ఓట్ల గెలుపు వెనుక ఓటు- చోరీ ఉందని ఆరోపించారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతమని చెప్పుకొచ్చారు మహేష్ ఓటు- చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటు-కి దెబ్బ తగులుతోందని చెప్పుకొచ్చారు. దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓటు- చోరీ జరిగిందని నమ్ముతున్నారని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఓటు- చోరీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు- చోరీ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటు- చోరీని అరికట్టాలని కోరారు. ఓటు- చోరీ సంతకాల సేకరణలో జర్నలిస్టులు, మేధావులు పాల్గొనాలని సూచించారు. బీహార్‌లో మూకుమ్మడిగా ఓట్లను తొలగించారని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# నేడు గ్రూప్-2 ఫలితాలు విడుదల

**హైదరాబాద్, సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ గ్రూప్-2 అభ్యర్థులకు శుభవార్త వచ్చింది.. గ్రూప్-2 ఫలితాలు విడుదల ముహూర్తం ఖరారైంది. ఆదివారం గ్రూప్-2 ఫలితాలు విడుదల కాబోతున్నాయి. 783 పోస్టుల తుది ఫలితాలను ఆదివారం మధ్యాహ్నం రిలీజ్ చేయాలని టీజీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. దసరా పండుగలోపే తుది ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందజేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

**చెన్నై, సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** తమిళనాడులో ఘోరం జరిగింది. టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 36 మంది మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కరూర్ ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో పలువురు చిన్నారులు ఉన్నట్టు స్థానిక ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అనుకున్న సమయానికి ఆరు గంటలు ఆలస్యంగా వేదిక వద్దకు విజయ్ చేరుకోవడంతో ఆయనను చూసేందుకు ఒక్కసారిగా అభిమానులు ఎగబడ్డారు. దీంతో ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్నట్టు- తెలుస్తోంది. రాత్రి 7:45 గంటలకు ఈ తొక్కిసలాట చోటుచేసుకుంది. ర్యాలీలో 30,000 మందికి పైగా జనం పాల్గొన్నట్టు- చెబుతున్నారు. విజయ్‌ను చూసేందుకు ఒక భవంతి పిట్టగోడపై పలువురు చేరడంతో పిట్టగోడ కుప్పకూలిందని, దీంతో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. దీంతో కొంత గందరగోళం, తొక్కిసలాట జరిగిందని తెలుస్తోంది. దీంతో విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. వేదిక పైనుంచి తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో పాల్గొనేందుకు కరూర్‌కు మధ్యాహ్నం రావాలల్సి ఉంది. ఆలస్యంగా రావడంతో ఉదయం నుంచి వేచిచూస్తున్నజనం ఒక్కసారిగా ఎగబడడంతో తొక్కిసలాట చోటు-చేసుకుంది. కరూర్‌లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు 31 మంది మృతి చెందినట్టు- సమాచారం. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలుస్తోంది. వీరిలో పార్టీ కార్యకర్తలతోపాటు ఆరుగురు చిన్నారులు కూడా ఉన్నారు. పదివేల మందితో ర్యాలీకోసం టివికె అనుమతి తీసుకుంది. అయితే కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో వారిని నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో తొక్కిసలాట పరిస్థితి ఏర్పడింది. అనేక మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితి గమనించిన ఆయన.. ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. భారీ సమూహంలో అతికష్టం మీద అక్కడికి చేరుకున్న అంబులెన్సుల్లో బాధితులను ఆసుపత్రులకు తరలించారు. జనం భారీగా తరలిరావడంతో అంబులెన్స్‌లు వెళ్లడానికి కూడా దారిలేకుండా పోయింది. ఈ క్రమంలో తోణ సాయం అందక పలువురు మరణించారు. తమిళనాడులో తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. కరూర్‌లో ప్రచార సభలో దురదృష్టకర సంఘటన తీవ్రంగా కలచివేసింది. బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కష్ట సమయంలో వారికి మనోధైర్యం అందించాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'కరూర్ నుంచి వస్తోన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అన్ని రకాల సాయం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి, కలెక్టర్‌కు సూచించా. కరూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా. వైద్యులు, పోలీసులకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నానని ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇదిలావుటే పరిస్థితిని సమీక్షించేందుకు నేడు కరూర్‌కు సిఎం స్టాలిన్ రానున్నారు.

# సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

**(మొదటి పేజీ తరువాయి)**

హైదరాబాద్ నగరంలోని మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 65 ఏటీసీలను వర్చువల్ గా ప్రారంభింప చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను ఏటీసీలుగా ప్రభుత్వం మార్చింది.. చదవుతో పాటు- విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించాలి అన్నారు. స్టూడెంట్స్‌కు చదువుతో పాటు- నైపుణ్యం కూడా అవసరం.. యువతలో నైపుణ్యాలు పెంపు కోసం టాటా సంస్థతో చర్చలు జరిపామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యల కోసమే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 2,400 కోట్ల ఖర్చు పెట్టి ఏటీసీలను అందుబాటులోకి తెచ్చాం.. సంకల్పం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.. టాటా సహకారంతో ఏటీ-సీలను అభివృద్ధి చేశామన్నారు. సరైన స్కిల్ ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు నాతో చెప్పారు.. త్వరలోనే మరో 53 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.. భవిష్యత్ లో మొత్తం 116 ఏటీసీలనను నెలకొల్పబోతున్నామని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఇంజనీరింగ్ పట్టా కూడా నాలుక గీసుకోవడానికి పనికి రాదు అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. సాంకేతికి నైపుణ్యం ఉంటే జపాన్,జర్మనీలు కళ్లకు అద్దుకుని తీసుకుం టున్నారని అన్నారు. అయితే, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేళ్లు ఏం జరగలేదు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ నైపుణ్యం ఉంటే సరిపోదన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు.. చైనా, జపాన్ లాంటి దేశాలు మన ముందు మోకరిల్లే పరిస్థితులు వస్తాయి.. చదుదు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని ఆయన తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ కోర్సులతోనే ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు అని సూచించారు. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2 వేల స్టయిఫండ్ ఇస్తామన్నారు. విద్యార్థులే గంజాయి వ్యాపారం చేసే పరిస్థితి వచ్చింది.. వ్యసనాల బారిన పడితే తల్లిదండ్రుల బాధను మీరు అంచనా వేయలేరని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువతలో స్కిల్స్ పెంచడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు- వివరించారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కానీ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ యువతలో లేవు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు అన్నారు. రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు-చేశాం. ఒక్కొక్క దాంట్లో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు. వీటిలో శిక్షణ పొందుతున్న అందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. నిరుద్యోగుల పోరాటం వల్లే మనకు తెలంగాణ సాకారమైంది. రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ , స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలకు శ్రీకారం చుట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయని.. టెక్నికల్ స్కిల్స్ లేకపోతే ఈ రోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి ఉందన్నారు. కార్పొరేట్ కంపెనీల్లో కూడా లేని ఎక్విప్మెంట్ ఏటీసీల్లో ఉందన్నారు. ఒక్కో ఏటీసీలో 170 నుంచి 200 మంది జాయిన్ అవుతారని తెలిపారు. ఏటీసీల్లో -ట్రైనింగ్ తీసుకున్నవారిలో 90 శాతం మందికి మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే యువతకు నిరుద్యోగుల పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కానీ సొంత రాష్ట్రంలో పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నేరవేరలేదన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, టాటా గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటు- చేసిన 65 ఏటీ-సీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

**(మొదటి పేజీ తరువాయి)**

10 అడుగుల ఎత్తులో వరద పారుతున్నది. మూసీ చుట్టుపక్కల కాలనీలు, బస్తీల్లోకి వరద ముంచెత్తింది. భారీ వర్షాలతో హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ ఏకంగా 13 ఫీట్ల ఎత్తుతో పొంగిపొర్లుతోంది. గడిచిన 30 ఏళ్లలో మూసీకి ఈ స్థాయిలో వరద రావడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. మూసీ వరద తాకిడికి పలు ప్రాంతాల్లో గుడులు కూడా మునిగిపోయాయి. పురానాపూల్ దగ్గర ఓ శివాలయంలో పూజారి కుటుంబం చిక్కుకుంది. వాళ్లు తమను ఆదుకోవాలని ఆర్తనాదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది వారికి అల్పాహారం అందించారు. వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్‌కు వెళ్లే రెండు వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దాంతో ఆ బస్టాండును అధికారులు తాత్కాలికంగా మూసేశారు. మరోవైపు చాదర్‌ఘాట్ వద్ద చిన్నవంతెనపై వరద ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో ఆ వంతెనపై నుంచి రాకపోకలను నిలిపేశారు. దాంతో పెద్ద వంతెన పైనుంచే రాకపోకలు కొనసాగుతున్నాయి. ఫలితంగా చాదర్‌ఘాట్ పరిసర ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు మూసారాంబాగ్ వద్ద మూసీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దాంతో అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిని అధికారులు మూసేశారు. మూసారాంబాగ్ ÷ాత వంతెనపై 10 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. నిర్మాణంలో ఉన్న వంతెనను కూడా తాకుతూ వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో వరద నీటిలో కొత్త వంతెన నిర్మాణ సామాగ్రి కొట్టు-కుపోయింది. మూసీ నది ఉప్పొంగి ప్రవహించడంతో దీంతో హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రెవెన్యూ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు .ఎంజీబీఎస్‌కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.హైదరాబాద్‌లోని జంట జలశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. నగరంలోని మహాత్మాగాంధీ బస్సు స్టేషన్‌కు వరద ప్రవాహం పోటెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి హైడ్రా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

**హైదరాబాద్, సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో నూతన టూరిజం పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్‌కు మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ-పడుతోంది. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి.. మీకు అండగా ఉండటంతో పాటు-, లాభాలను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం అన్నారు.హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో సీఎం పాల్గొని ప్రసంగించారు. 'గోల్కొండ, రామోజీ ఫిల్మ్‌సిటీ- వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. ఎకో, మెడికల్, హెల్త్ - టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించాం. హైదరాబాద్ ఓల్డ్ సిటీ- కాదు.. ఒరిజినల్ సిటీ-. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ.. హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించి.. ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఎలాంటి ఢోకా లేదన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ అత్యంత అనుకూలమైన నగరం అని అన్నారు. పౌరులకు అత్యుత్తమ భద్రత కల్పిస్తున్నామని సిఎం రేవంత్ చెప్పారు. పదేండ్లు టూరిజానికి పాలసీ లేదన్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ వచ్చాక సమగ్ర పాలసీ తెచ్చామన్నారు. ఏ రాష్ట్రానికి లేని టూరిజం స్పాట్లు- తెలంగాణకు ఉన్నాయన్నారు. ఎకో,హెల్త్, మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించాని నిర్ణయించామని తెలిపారు. తెలంగాణలో పెట్టు-బడులు పెడితే.. భద్రత కల్పించే బాధ్యత తమదేనన్నారు. టెంపుల్ టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు . హైదరాబాద్ లో రక్షణ శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ లో 15 వేలకోట్ల పెట్టు-బడులు అభినందనీయమని.. టూరిజం మినిస్టర్ జూపల్లిని అభినందిస్తున్నానని సీఎం రేవంత్ చెప్పారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

# వరంగల్‌లో ముస్లిం ఐక్యత ఉద్యమం

**● వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా బంద్‌కు మద్దతు**




**వరంగల్, సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** వక్ఫ్ సవరణ చట్టం, 2025కు వ్యతిరేకంగా అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు అక్టోబర్ 3న దేశవ్యాప్తంగా బంద్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో వరంగల్ ముస్లిం యూనిటీ డెవలప్మెంట్ మూమెంట్ ప్రత్యేకంగా విలేకరుల సమావేశం నిర్వహించి బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది.వరంగల్ ముస్లిం కమ్యూనిటీ సెంటర్‌లో జరిగిన సమావేశంలో ముస్లిం యూనిటీ అండ్ డెవలప్మెంట్ మూమెంట్ అధ్యక్షుడు ముహమ్మద్ అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ, వక్ఫ్ సవరణ చట్టం ముస్లింల మత స్వేచ్ఛ మరియు రాజ్యాంగ హక్కులపై దాడి అని, వక్ఫ్ ఆస్తుల స్వయంప్రతిపత్తిని హరించే ప్రయత్నమని తీవ్రంగా విమర్శించారు. ఈ సమస్య కేవలం ముస్లింలకే కాకుండా భారత రాజ్యాంగ స్ఫూర్తికి సంబంధించినదని అన్నారు.ఈ సందర్భంగా ముహమ్మద్ అయూబ్ అలియాస్ రయీస్, భారత జాతీయవాద ఉద్యమ ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ అబ్దుల్ అలీ జుబైర్, ముహమ్మద్ సర్వర్ మునాభాయ్, ముహమ్మద్ ఫరూక్, న్యాయవాది ఖలీల్ తదితరులు మాట్లాడుతూ, బంద్ పూర్తిగా శాంతియుతంగా ఉంటుందని, ఏ సమాజానికి వ్యతిరేకంగా కాదని, కేవలం కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణలకు వ్యతిరేకంగా సమిష్టి స్వరం వినిపించడమే ఉద్దేశమని తెలిపారు.బోర్డు ప్రకటన ప్రకారం, ఈ శాంతియుత బంద్ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుంది. ఇందులో విద్యా మరియు వాణిజ్య సంస్థలు ఉంటాయి. అయితే ఆసుపత్రులు, మెడికల్ షాపులు మరియు అవసరమైన సేవలకు మినహాయింపు ఉంటుంది. దేశవ్యాప్తంగా ఇమామ్‌లు, మత బోధకులు శుక్రవారం ప్రసంగాలలో ఈ సవరణ చట్టం తీవ్రతను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు."సేవ్ వక్ఫ్, సేవ్ కాన్స్టిట్యూషన్" నినాదంతో ఈ ఉద్యమం కొనసాగుతుందని, వక్ఫ్ సంస్థల స్వతంత్రతను కాపాడడం ముస్లింల బాధ్యత అని మౌలానా ఖలీద్ సైఫుల్లా రెహమానీ మరియు బోర్డు ఇతర నాయకులు స్పష్టం చేశారు.వరంగల్ ముస్లిం ఐక్యత మరియు అభివృద్ధి ఉద్యమం ఈ నిరసనను నిర్ణయాత్మక పోరాటంగా వర్ణిస్తూ, నగరంలోని వ్యాపారులు, దుకాణదారులు, సాధారణ ప్రజలు పూర్తి స్థాయిలో బంద్‌లో పాల్గొని దేశవ్యాప్త ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.

# రావణాసుర వధను నిలిపివేయాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ని కోరిన తెలంగాణ ఉమ్మడి దళిత సంఘాల ఐక్య వేదిక



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రావణాసుర వధను నిలిపివేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కి వినతి పత్రం అందజేసిన ఉమ్మడి దళితసంఘాల ఐక్య వేదిక నాయకులు. ఈ సందర్భంగా ఉమ్మడి దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూబెల్లంపల్లి పట్టణంలో జరుగుతున్న రావణాసుర వదను ఆపాలని అది కేవలం బిజెపి ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ అయిన హిందూ ఉత్సవ కమిటీ పేర్లతో వ్యాపారుల దగ్గర రాజకీయ నాయకుల దగ్గర అక్రమ వసూల్లకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ దేశ మూల వాసి ద్రావిడ రాజ్యాల చక్రవర్తి దశగ్రీవుడు, లంకేశ్వరుడుని రావణ దహనాన్ని చేస్తూ పైశాచికానందం పొందుతూ మా ఆత్మగౌరవం దెబ్బతీస్తున్నారని, దీని ద్వారా వాయు కాలుష్యము, ధ్వని కాలుష్యము వలన ప్రజారోగ్యముదెబ్బతింటుందని పేర్కొన్నారు. ప్రతి పండగలు మతసామరస్యంతో ఎలాంటి విభేదాలు లేకుండాఅన్నదమ్ముల్లాగా జరుపుకోవాలని పాలపిట్టను చూసి జమ్మి చెట్టుకు, మొక్కి అలై బలై తీసుకునే సాంప్రదాయాలను పాటించాలని, ఇట్టి రావణాసుర వధకు అనుమతులు ఇవ్వవద్దని ఎమ్మెల్యేని కోరారు. ఇచ్చిన ఉమ్మడి దళిత సంఘాల అధ్యక్షులు కుంభాల రాజేష్, చిలుక రాజనర్సు, ప్రధాన కార్యదర్శి గోమాస రాజం, ముఖ్య సలహాదారులు ఉంద్రాల్ల మల్లయ్య, బత్తుల రాజలింగు, ఉపాధ్యక్షులుఆకునూరి రాజకుమార్, కామెర దుర్గయ్య, కారెంగుల మల్లేష్, అంగూరి సుభాష్, కార్యదర్శులు ఏలుక ఆకాష్, కాలేపల్లి నవీన్, సభ్యులు పట్నం చక్రధర్, పాముల రాజలింగు, నంది కొమురయ్య పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు అమలు చేయని పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదు

**స్థానిక ప్రజా సమస్యలపై పోరాడాలి**

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**




**వరంగల్ సెప్టెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** గత ఎన్నికల్లో ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక విస్మరించిన పాలక పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎంసిపిఐ(యు) సంగెం మండల సమావేశం కామ్రేడ్ మండల ఐలయ్య అధ్యక్షతన స్థానిక కుంటపెల్లి గ్రామంలో జరగగా దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలకు ఓట్లు సీట్లు అధికారంపై ఉన్నంత ప్రేమ ప్రజా సమస్యల పరిష్కారంపై లేకపోవడం దారుణం అన్నారు. అధిక వర్షాలు యూరియా కొరత పంట రుణాలు లేక రైతాంగం తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటుంటే కనీసం భరోసా కల్పించే పరిస్థితి కూడా లేకపాయనని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ఆశాజనకమైన అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక అరాకొర అమలు చేసి గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రజలకు ఉపయోగపడే హామీలను అమలు చేయకుండా దాటవేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా తక్షణమే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వ వైఫల్యాలు అధిక వర్షాలతో నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్యాచరణ రూపొందించి సంబంధిత కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టి పరిష్కారానికి ప్రయత్నం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలతో సమస్యలతో పాటు అవినీతి అక్రమాలు దోపిడీ విపరీతంగా పెరిగిపోయాయని స్థానిక ఎన్నికల్లో అలాంటి పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా ప్రజలు సమయత్తం కావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మంద రవి మండల కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్ మండల నాయకులు గోనె రామచందర్ సోమిడి రవి జక్క అశోక్ రౌతు శ్రీను నాలం కొమురయ్య దుపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా కోర్టు సమీకృత భవనంలో ఘనంగా నిర్వహించడం బతుకమ్మ వేడుకలు

**● భారత సంప్రదాయ పండుగలను మహిళా న్యాయవాదులు ఉద్యోగులు తారతమ్యం లేకుండా గొప్పగా నిర్వహించుకోవాలి ● ఔట్సోర్సింగ్ మహిళ ఉద్యోగులకు నగదు కానుకలు అందించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు మార్కంటి రాములు**





**మెదక్ జిల్లా,సెప్టెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** మెదక్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు మహిళా న్యాయవాదులు సిబ్బందితో బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం జరిగింది, ముందుగా బతుకమ్మలకు సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి ప్రారంభించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు, మర్కంటి రాములు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తారతమ్యం లేకుండా మహిళలు ఉద్యోగులు మన భారత సంస్కృతి సంప్రదాయ పండుగను గొప్పగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగను మెదక్ జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని మహిళలందరూ పూలతో బతుకమ్మను పేర్చి బాధలన్నీ మరిచి సుఖ సంతోషాలతో బతుకమ్మను ఒక చోట చేర్చి బతుకమ్మ బతుకమ్మ అని సాంప్రదాయ పాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం మెదక్ జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదుల తరపున సంతోషాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు, బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న మహిళ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, (ఆడపడుచులకు) తనవంతుగా బతుకమ్మ పండుగ కానుకగా ఆర్థిక సహాయాన్ని మెదక్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మర్కంటి రాములు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మహిళ కోర్టు ఉద్యోగులు పాల్గొని బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకొని సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

# మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు






**పరకాల, సెప్టెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** పురపాలక సంఘం పరకాల యందు సద్దుల బతుకమ్మపండుగను పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాలానుసారంగా శనివారం రోజుకార్యాలయము నందు ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు కమిషనర్‌కె. సుష్మ ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో మహిళఉద్యోగులు, మెప్మా ఆర్పీలు సంబురాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కమిషనర్ మట్లాడుతూ.కుల, మతాలకు అతీతంగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగ యొక్కకీర్తిని చాటుటకు పట్టణంలోని పురవీధులలో పెద్ద పెద్ద బతుకమ్మలను ఏర్పాటు చేయడం జరిగిందని. ప్రజలు పాడి పంటలతో,సుఖ సంతోషాలతో జీవనం గడుపాలని ఆకాంక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు, మహిళ ఉద్యోగులు.మహిళా సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ చరిత్రలో బీసీల ఆత్మగౌరవాన్ని అత్యున్నత శిఖరాలపై నిలబెట్టిన పార్టీ కాంగ్రెస్

**● యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలివేర్**



**వరంగల్.సెప్టెంబర్ 27.(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ చరిత్రలో బీసీల ఆత్మగౌరవాన్ని అత్యున్నత శిఖరాలపై నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం సంతోషకరమైన విషయం అని యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్ అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు 42రెండు శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం శుభపరిణామం అన్నారు. ఈ నిర్ణయం పట్ల బీసీలు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని బీసీల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత శిఖరాలను నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీలకు బడుగు బలహీన వర్గాల ప్రజల కు అండగా ఉంటుందని మరోసారి రుజువైందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి రేపు జరగబోయే ఎన్నికలలోప్రజలంతా అండగా ఉండాలని అన్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి మరియు బీసీ కోసం ప్రతిక్షణం పోరాటం చేస్తూ బీసీల కల నెరవేర్చిన అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ సహకరించిన క్యాబినెట్ మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు బీసీ కుల సంఘాల నాయకులకు డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వవిప్ డాక్టర్ రాంచంద్రు నాయక్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ వర్షం వ్యక్తం చేసిన యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్.

# చత్రపతి శివాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**నర్సంపేట సెప్టెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను శివాజీ రోడ్ లోని చత్రపతి శివాజీ ఫ్రెండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ఆరోవ రోజు అమ్మవారూ శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనం ఇస్తున్నారు. సాయంత్రం కాశీ పండితులచే మహా హారతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ మహత్కర కార్యక్రమాన్ని భక్తులు వీక్షించి అమ్మవారి దీవెనలు తీసుకున్నారు.ఈ ఆరు రకల మహా హారతిలతో అమ్మవారు దర్శనం ఇవ్వడం జరిగింది: 1.అగర్బత్తి హారతి 2. శంకువందన హారతి 3. ధూపం హారతి 4. మహా హారతి 5. రుద్ర హారతి 6. పుష్పాంజలి హారతిఈ కార్యక్రమానికి అధిక సంఖ్య లో భక్తులు హాజరైనారు మరియు చత్రపతి శివాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# నిజాం నిరంకుశత్వానికి స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ




**నర్సంపేట సెప్టెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** నిజాం నిరంకుశత్వానికి, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అనిగౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు.హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలను శనివారం జరిగాయి.ఈ సందర్బంగా గౌడ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడు తూ స్వాతంత్ర్యపోరాటంలో ,మలిదశ ఉద్యమంలో ముందుండి బాపూజీ పోరాడన్నారు.బాపూజీ ఆశయాల సాధన కోసం సబ్బండ వర్గాలు కృషి చేయాలని రమేష్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ స్టేట్ కో-ఆర్డినేటర్ తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బండారి జనార్ధన్ గౌడ్,బత్తిని మొగిలయ్య ఫౌండేషన్ కమిటీ చైర్మన్ కునూర్ రంజిత్ గౌడ్, మార్క రవి గౌడ్, శరత్ గౌడ్,డిఆర్ఓ వైవి గణేష్, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసింహ స్వామి, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పాల్గోన్నారు.

PCW తెలుగు దినపత్రిక
ఆదివారం 28 సెప్టెంబర్ 2025

## బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు...



**కరీంనగర్,సెప్టెంబర్27(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు ఆధ్వర్యంలో శనివారం రోజున ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి 110 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాజా మాజీ మేయర్ సునీల్ రావు, మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమంలో తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తిగా నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేశారు 1947 లో కింగ్ కోటి నుంచి బయటకు వచ్చిన నిజం నవాబుల పైకి బాంబు విసిరిన సంఘటనలో నిందితుడిగా బడుగు బలహీన వర్గాల కోసం రాజకీయ జీవితంలో బడుగు బలహీనతల కోసం తెగించి కొట్లాడిన వ్యక్తి తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవిని త్యజించిన త్యాగశీలి మలిదశ తెలంగాణ ఉద్యమకారుల కోసం నిలుచునే నీడ లేకుంటే జలదృశ్యం లో ఉన్న తన ఇంటిని సైతం కేరాఫ్ అడ్రస్ గా మార్చి త్యాగం చేసిన వ్యక్తి వారి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వాసాల రమేష్ గుజ్జ శ్రీనివాస్ గుంజేటి శివకుమార్ తణుకు సాయికృష్ణ మాసం గణేష్ గర్దాస్ సతీష్ వేముల చంద్రశేఖర్ స్వర్గం నరసయ్య రంగు సంపత్ దేవసాని సత్యనారాయణ వేణు పోరెడ్డి శ్రీధర్ కచ్చకాయల రాజేంద్రప్రసాద్ బుస అనిల్ ఓడ్నాల రవీందర్ ఓబిసి మోర్చ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మచ్చలేని నేత కొండా లక్ష్మణ్ బాపూజీ...

**- తెలంగాణ కోసం తన నివాసాన్నే త్యాగం చేసిన నాయకుడు.**

**- కొండా లక్ష్మణ్ బాపూజీకి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘన నివాళి...**




**కరీంనగర్,సెప్టెంబర్27(పీసీడబ్ల్యూ న్యూస్):** పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉపసభాపతిగా, మంత్రిగా, శాసనసభ్యునిగా అనేక పదవులు చేపట్టినా మచ్చలేని నాయకుడిగా సేవలందించిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఈ తరం నాయకులకు స్ఫూర్తిదాయకమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. ఈరోజు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ ఉద్యమ పతాక కొండా లక్ష్మణ్ బాపూజీ. చేనేత సహకారోద్యమానికి నాయకత్వం వహించిన నాయకుడు. నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబావుటా ఎగరేసి తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకను చాటిన మహానేత. బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత నిజాయితీకు నిలువుటద్దం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ఇంటినే త్యాగం చేసిన జల ద్రుశ్య ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ. నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు బాపూజీ. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేసిన నాయకుడు. చేనేత, చేతివృత్తుల కార్మికుల కంచంలో అన్నం మెతుకుగా మారిన మానవతావాది కొండా లక్ష్మణ్ బాపూజీ. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ టోపీ పెట్టుకుని 'సిటిజన్ ప్రొటెక్షన్ కమిటీ' పేరుతో పౌర హక్కుల కోసం పోరాడి అనేక సార్లు జైలుకు వెళ్లిన యోధుడు బాపూజీ. ఆధిపత్యాన్ని సహించని వ్యక్తిత్వం బాపూజీ సొంతం. తన జీవితమంతా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం అనే లక్ష్యాల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. నిజాం రాజును అంతమొందిస్తే తప్ప హైదరాబాద్ సంస్థాన ప్రజలకు విముక్తి లేదని భావించిన బాపూజీ మీర్ ఉస్మాన్ అలీఖాన్‌పై బాంబు దాడికి వ్యూహం రచించి అమలు చేసిన వ్యూహకర్త. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిర్బంధించబడిన నాయకులకు పార్టీలతో నిమిత్తం లేకుండా ఉచిత న్యాయ సహాయం అందించిన గొప్ప న్యాయవాది బాపూజీ. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉపసభాపతిగా, మంత్రిగా, శాసనసభ్యునిగా మచ్చలేని నాయకుడిగా సేవలందిస్తూ ఈ తరం నాయకులకు స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. తెలుగు నేలపై సైకిల్ యాత్ర, పాదయాత్రలకు శ్రీకారం చుట్టిన మొట్ట మొదటి వ్యక్తి. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన నాయకుడు కొండా లక్ష్మణ్. 'తెలంగాణ పీపుల్స్ పార్టీ' స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటిన నేత బాపూజీ. తెలంగాణ తల్లికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం నినదించిన ప్రతి ఒక్కరికీ అండగా నిలిచిన మహనీయుడు మన బాపూజీ కొండా లక్ష్మణ్ జీ.96 సంవత్సరాల పండు ప్రాయంలో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో తెలంగాణ కోసం దీక్ష చేశారంటే బాపూజీకి తెలంగాణపట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. బాపూజీ విలువలు, త్యాగం,పట్టుదల, నిజాయితీ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం.

## వికసిత్ భారత్‌లో యువత పాత్ర కీలకం...

**- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**






**కరీంనగర్,సెప్టెంబర్27(పీసీడబ్ల్యూ న్యూస్):** వికసిత్ భారత్ లో యువత పాత్ర కీలకమని, యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.శనివారం రోజున కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం లో వరంగల్ జిల్లా వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమ గోడ ప్రతిని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూవికసిత భారత్ ని నిర్మించేందుకు యువత అంతా ఒక్కతాటిపైకి వచ్చి, దేశ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే త్వరతగతిని దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. యువత స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకోని క్రమశిక్షణ, విలువలు, దేశభక్తి, సామాజిక స్ఫూర్తితో ముందుకి సాగాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 2047 వరకు భారత దేశాన్నీ విశ్వ గురువుగా, వికసిత భారత్ గా చేయడమే లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్నారని తెలిపారు. ప్రస్తుతం వికసిత్ భరత్ యంగ్ లీడర్స్ క్విజ్ లో యువత అందరు పాల్గొనాలని, క్విజ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికీ ప్రధాన మంత్రి ని కలిసే అవకాశం తో పాటు జాతీయ యువజన ఉత్సవాల లో పాల్గొనే అవకాశం కూడా ఉందని తెలిపారు. వాగ్దేవి కళాశాల లో త్వరలో నిర్వహించే వికసిత్ భరత్ సదస్సు కు వస్తానని బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. అలాగే వికసిత్ భారత్ కార్యకమాన్ని ముందుకు తీసుకెళ్తున్న కళాశాల జాతీయ సేవ పథక కార్యక్రమ అధికారి ప్రొఫెసర్ మొహమ్మద్ ఆజమ్ ని వాగ్దేవి కళాశాల విద్యార్థుల ను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుంజేటి శివ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు పేదలకు మరింత చేరువ...

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి.**






**శంకరపట్నం,సెప్టెంబర్26(పీసీడబ్ల్యూ న్యూస్):** సంక్షేమ పథకాలను పేదలకు మరింత చేరువ కావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం శంకరపట్నం మండలం కేంద్రంలోని రైతు వేదికలో 81 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమం పథకాలను ప్రవేశపెట్టిందని, ఆ ఫలాలు పేదలకు అందించడం సర్కార్ ధ్యేయమన్నారు. ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అందులో భాగంగానే సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి, ఎల్వోసీ ద్వారా నిరుపేదలకు ప్రభుత్వం సాయపడుతున్నదన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తూచ తప్పకుండా అమలు చేస్తున్నరని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతుందని అని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూసే పరిస్థితి లేకుండా నిర్ణీత వ్యవధిలోనే ఆర్థిక సహాయాలు అందజేస్తున్నదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో నిరుపేదలకు ఇళ్లుకట్టించిన పాపాన పోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ వారి సొంతింటి కలను సాకారం చేస్తున్నదన్నారు. పదేళ్ల కాలంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోగా కనీసం అదనపు పేర్లు నమోదు గానీ కార్డుల బదలాయింపుగాని చేపట్టకుండా ప్రజలను పరేషాన్ చేశారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తున్నదని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రైతు భరోసా కింద 9వేల కోట్లు పంపిణీ చేసిందని ఆయన చెప్పారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకందారులకు ఉచిత కరెంటు అందిస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా శక్తివంతులు చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక పథకాలతో పాటు వడ్డీలేని రుణాలను విరివిగా అందిస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా మానవీయ కోణంలో ఆలోచించి చేస్తుందని ఆయన చెప్పారు.ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీని పారదర్శకంగా నిర్వహిస్తున్నదన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే ఓర్వలేకపోతున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నప్పటికీ అదేమీ పట్టించుకోకుండా ఒక్క యూరియా కొరత పేరిట రైతులు ఆందోళనలకు దిగడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా రైతులు వాస్తవాలను గ్రహించి తమకోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి రైతులు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి స్రవంతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ కోరం రాజిరెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, పార్టీ నాయకులు బండారి తిరుపతి, గట్టు తిరుపతి, దుర్గం తిరుపతి,ఆర్.పవన్ కుమార్, ఎగ్గని రమేశ్, సదానందం, ఎ.తిరుపతి, కె.రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వచ్చింది... యూరియా బాధలు తెచ్చింది

**● బిఆర్ఎస్ మండల నాయకులు**



**ఖానాపూరం,సెప్టెంబర్ 27,(పిసిడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలలోని వేపచెట్టుతండా, ఉమ్మడి మంగళ వారి పేట యూరియా అందక అధిక వర్షాలతో నష్టపోయిన రైతు పంటలను పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ మండల బృందం. వేపచెట్టు తండాలో పత్తి, మొక్కజొన్న పంటలు యూరియా అందక అధిక వర్షాలతో పంట చేతికొచ్చే దశలో నేలపాలు కావడంతో పెట్టిన పెట్టుబడి రాదని అప్పుల పాలు అవుతామంటూ లబోదిబో అంటూ కన్నీరు కారుస్తున్న రైతాంగం.మండల వ్యవసాయ అధికారులను ప్రతి గ్రామంలో పంపించి ఎలక్షన్ కోడ్ తో సంబంధం లేకుండా తక్షణం సర్వే చేయించాలని కోరుతున్నారు. నష్టపోయిన రైతన్నల కు ఎకరాకి 30 వేల రూపాయల నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, ఖానాపూర్ మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, నర్సంపేట ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు బాలకిషన్ వెంకన్న రమేష్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్కే మౌలానా, బాలు నాయక్, మక్కా వెంకన్న, దెబ్బేట ఉపేందర్, సొసైటీ డైరెక్టర్లు రాజు, అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్, శ్రీనివాస్ గౌడ్, రెడ్డి నాయక్, మాజీ ఎంపీటీసీలు పూల్ సింగ్ రామస్వామి , మురళి, బిక్షపతి, ఉపేందర్, బెజవాడ వెంకన్న, రైతులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం...

**కరీంనగర్,సెప్టెంబర్27(పీసీడబ్ల్యూ న్యూస్):** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచార ప్రముఖ్ తడిగొప్పుల శంకరయ్య పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ విద్యానగర్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీరామ కళ్యాణ మండపంలో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, "స్వ" ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్ టి డి బ్యాంకు మేనేజర్ చంద్రారెడ్డి, స్వయంసేవకులు పాల్గొన్నారు.

## కలం స్నేహం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు...



**కరీంనగర్ జిల్లా,సెప్టెంబర్28(పీసీడబ్ల్యూ న్యూస్):**కలం స్నేహం కరీంనగర్ జిల్లాలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. జాతీయ వ్యవస్థాపకులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య నేతృత్వంలో హైదరాబాద్ వేదికగా జాతీయ స్థాయిలో అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి.స్వర స్నేహం, కథా స్నేహం, నాట్య స్నేహం, నటన స్నేహం తదితర గ్రూపులు నిర్వహిస్తున్నాము.వృద్ధులకు పండ్లు, స్వీట్స్, సంక్రాంతి ముగ్గుల పోటీలు, సేవా కార్యక్రమాలు చేస్తున్నాం అని కరీంనగర్ కలం స్నేహం అధ్యక్షురాలు డాక్టర్ మాసం సీమ తెలిపారు. ఆడవాళ్లు అన్నింట్లో ముందుండాలని, ఆడవాళ్లు అంటే ఆదిశక్తి స్వరూపులు అని, వారికి ఒక ప్రేరణ వాక్యాలను అందించడం జరిగినది. వారికి అమూల్యమైన వాక్కులు ఎందరికో ప్రేరణ స్ఫూర్తిని అందించాలని కోరుకోవడం జరిగినది. ముఖ్యంగా ఆడవాళ్లు అన్ని విషయాలను ఒక వేదికగా సమకూర్చుకొని "కలం స్నేహం" అనే ఈచోటు చాలా బలమైనది..ఈ స్నేహములో బతుకమ్మ సంబరా లు చేసుకోవడములో కలం స్నేహం అధ్యక్షులు మాసం సీమ మరియు సభ్యులు తదితరులు పాల్గొని ముందు తరాలకు మన సంస్కృతి సంప్రదాయములు అందించాల్సిన భాధ్యత మనపై ఉందని తెలిపారు.

# ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థను ప్రారంభించిన మంత్రి దామోదర



### 494 కోట్లతో పారిశ్రామిక శిక్షణ సంస్థల అభివృద్ధి

### విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో జీవించాలంటే సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి పరచుకోవాలి

### పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 65 ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలను రూపాయలు 494 కోట్ల తో హైదరాబాద్ లోని మల్లేపల్లి లోని ప్రభుత్వ ప్రారంభించారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వర్చువల్ పద్ధతిలో అన్ని పారిశ్రామిక శిక్షణా సంస్థల ప్రారంభ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పారిశ్రామిక శిక్షణ సంస్థను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఏర్పాటు చేసిన ట్రైనింగ్ ఎక్విప్ మెంట్ లను జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలసి పరిశీలించారు .విద్యార్థులు రూపొందించిన పరికరాలను, వారి ప్రతిభను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. పోటీ ప్రపంచంలో జీవించాలంటే విద్యార్థులు సాంకేతిక నైపుణ్యంను పెంపొందించుకోవాలన్నారు. సాంకేతిక నైపుణ్యం ఎదిగేందుకు దోహదం చేస్తుందన్నారు.సంగారెడ్డిలో 1963 లో ఈ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మారుతున్నా కాలానికి అనుగుణంగా మోడరన్ టెక్నాలజీ అందిపుచ్చుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందనీ మంత్రి దామోదర్ రాజనర్సింహ.విద్యార్థులు సాంకేతిక నైపుణ్యం,భాషా నైపుణ్యం,ఆత్మవిశ్వాసం లను అలవరచుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా పిలుపు నిచ్చారు.స్కిల్ డెవలప్మెంట్ పెంచుకోవటానికి ఇది సువర్ణావకాశం అన్నారు.విద్యార్థులు, బాలికలు,మహిళలు ముందుకు రావాలని కోరారు.ఏటీసీ లు రాబోయో కాలంలో విద్యార్థులకు పోటీ ప్రపంచంతో ఎదిగేందుకు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు.ఒక్కో సుమారు రూపాయలు.6 నుండి 7 కోట్లతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .ఈ సంస్థలు క్రాఫ్ట్స్‌మెన్ ట్రైనింగ్ స్కీమ్ కింద వివిధ ఇంజనీరింగ్ మరియు నాన్-ఇంజనీరింగ్ ట్రేడ్‌లలో వృత్తి శిక్షణను అందిస్తున్నాయన్నారు.యువతకు వారి ఉపాధి సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు.టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ సహకారంతో, రాష్ట్రం లో ఇప్పటికే ఉన్న 65 ఐటీఎల్‌లను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు గా అప్‌గ్రేడ్ చేయడానికి కూడా శ్రీకారం చుట్టిందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా.సంగారెడ్డి జిల్లాలో మూడు ఏర్పాటు చేశామన్నారు., పటాన్చెరు, బీరంగూడ కమాన్, , హత్నూరా., సంగారెడ్డి. ప్రస్తుతపారిశ్రామిక డిమాండ్లకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాలను రూపొందించి విద్యార్థులకు ఇండస్ట్రీ 6.0 అధునాతన కోర్సులను ప్రవేశపెట్టడంపై దృష్టి పెడుతున్నామన్నారు.వర్చువల్ విశ్లేషణ, డిజైన్ లు, మ్యాచింగ్ టెక్నాలజీ,ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ ,పారిశ్రామిక రోబోటిక్స్, డిజిటల్ తయారీ, ప్రక్రియ నియంత్రణ, ఆటోమేషన్,మెకానిక్ ఎలక్ట్రిక్ వాహనం ల సాంకేతికత పై స్కిల్ దవలప్ మెంట్ పై శిక్షణ ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరితోష్ పంకజ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,ఆత్మ కమిటీ చైర్మన్ రాంరెడ్డి,అదనపు లేబర్ కమిషనర్ గంగాధర్ ,ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహణ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

### నిస్వార్థ సేవకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ: సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.కొండంత మనసు ఉన్న కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్తామని చింత ప్రభాకర్ అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ద్వారా చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసుకున్నాం. సదాశివపేట చేనేత సహకార సంఘానికి కొండా లక్ష్మణ్ బాపూజీ వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఆవిష్కరించుకోవడం జన్మ ధన్యం అయ్యిందని తెలిపారు.

## దివ్యాంగ సహాయక ఉపకరణాల పంపిణీ చేసిన మంత్రి దామోదర

### పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఈజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మహిళా,శిశు సంక్షేమ శాఖ, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ టి ఐ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దివ్యాంగుల సహాయక ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పాల్గొన్నారు.దివ్యాంగులకు సహాయక ఉపకరణాలను పంపిణీ చేశారు.దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్,వినికిడి పరికరాలు సహా వివిధ ఉపకరణములు దివ్యాంగులకు అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌వి మెన్స్ ఫ్యాషన్స్ స్టూడియోని గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా పాల్గొని స్టూడియోని ప్రారంభించిన ఎన్టీఆర్ ఫౌండేషన్ కోఫౌండర్ పృథ్వీరాజ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ లో అద్భుతమైన ఆర్ వి మెన్స్ ఫ్యాషన్స్ స్టూడియో గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ స్టూడియోలో స్టైలిష్,ట్రెండీ మెన్స్ వేర్ అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ యువ పారిశ్రామికవేత్తల ఆత్మవిశ్వాసాన్ని అభినందిస్తూ, యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం సమాజ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. షాప్ ప్రారంభించిన యువకులను అభినందిస్తూ,వారికి అన్ని రంగాల్లో విజయాలు కలగాలని ఆకాంక్షించారు.



## కొండా లక్ష్మణ్ బాబుజి 110వ జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న యువజన వికాస్ సమితి అధ్యక్షులు విజయకుమార్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ శనివారం శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమంలో యువజన వికాస్ సమితి అధ్యక్షులు విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా దర్శించి అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధనకై తొలి దశ, మలిదశ ఉద్యమంలో పాల్గొని స్వతంత్రం, తెలంగాణ సాధించును తన పాత్ర ప్రాముఖ్యంగా ఉన్నదని మనం చెప్పుకోవచ్చు అదేవిధంగా శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని చూస్తుంటే మొత్తం తాను దేశం ఫస్టు, రాష్ట్రం తర్వాత ఇల్లు అనే విధంగా ఉన్నదని తన కుటుంబం మొత్తం కూడా దేశ సేవలో ఉన్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు,ఇటువంటి గొప్ప మహనీయుల జయంతులను పురస్కరించుకుని నిర్వహిస్తున్నటువంటి కార్యనిర్వాకులకు శుభాభినందనలు తెలియజేస్తూ ఇక్కడికి వచ్చి ఆయన జయంతి వేడుకలో పాల్గొన్న వారందరూ కూడా ఇక్కడి నుంచి ఒక స్ఫూర్తిని తీసుకొని వెళ్లాలని అంటే మనం కూడా ఆయన విధంగా ఆయన వారసులుగా ఆలోచించాలి. స్వదేశీ వస్తువుల్ని వాడి దేశ అభివృద్ధి కోసం మాత్రమే మనం తోడ్పడాల్సిందిగా మనం కూడా మన రాబోవు తరాలకు ఇటువంటి సందేశం అందించే విధంగా మనం ఉండాలని నాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి ఈ కార్య నిర్వాహకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యువజన వికాస సేవా సమితి కోశాధికారి షణ్ముఖం కార్యదర్శి సత్యనారాయణ హరిహర సభ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్

### కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించిన మాదిరి ప్రిథ్వీరాజ్

### పటాన్చెరు డివిజన్ అభివృద్ధిలో మరో ముందడుగు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలో జిహెచ్ఎంసి నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శనివారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పటాన్‌చెరు బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న బాపూజీ విగ్రహానికి మాదిరి ప్రిథ్వీరాజ్ ఘనంగా పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో బాపూజీ పోషించిన పాత్ర చిరస్మరణీయం.సమానత్వం,సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం మనకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుంది అని అన్నారు.ఆల్విన్ కాలనీలో రూ.59 లక్షలతో వరద నీటి కాలువ (స్టార్మ్ వాటర్ డ్రెయిన్) నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. శాంతి నగర్ కాలనీలో రూ.39 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన. సీతారామపురం కాలనీలో రూ.92 లక్షల వ్యయంతో కొత్త సీసీ రోడ్డు పనులు ప్రారంభం. గౌతమ్ నగర్ కాలనీలో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు. కృషి డిఫెన్స్ కాలనీలో రూ.84 లక్షలతో బి.టి (తారు) రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం.మాదిరి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, పటాన్చెరు డివిజన్ సమగ్రాభివృద్ధి కోసం మౌలిక వసతుల కల్పనకు అందరం కట్టుబడి ఉన్నామని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రధాన లక్ష్యం” అని ఆయన తెలిపారు.



## దేవి నవరాత్రి ఉత్సవాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాణిక్ యాదవ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్‌గూడ, కృష్ణారెడ్డిపేట్, సూర్యోదయ కాలనీ, భ్రమరాంబ నగర్ కాలనీ, ఇతర కాలనీలలో దేవి నవరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన పవిత్ర అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి వేడుకలు మన సంస్కృతిని, మన సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని, తల్లి దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు.అన్నదానం అనేది అత్యున్నతమైన దానం,దీని ద్వారా భక్తి, ఐక్యత, మానవత్వం మరింత బలపడుతుందని చెప్పారు.కాలనీలలో భక్తులందరూ ఉత్సాహభరితంగా పాల్గొని మాతకు పూజలు అర్పించారు. సర్వమత సౌహార్ధం, సమాజంలో ఐక్యతా భావం ఇలాంటి వేడుకల ద్వారా బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.తల్లి దుర్గాదేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ మనందరిపై ఉండాలని, ప్రజలందరికీ శ్రేయస్సు, అభివృద్ధి,ఐశ్వర్యం కలగాలని ఐలాపూర్ మాణిక్ యాదవ్ కోరుకున్నారు.అలాగే సమాజ సేవలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు, ధార్మిక కార్యక్రమాలు మరింత విస్తృత స్థాయిలో జరగాలని ఆకాంక్షించారు. ప్రజలతో కలిసి ప్రతి పండుగను, ప్రతి కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా జరుపుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరువు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## భారీ వర్షానికి కొట్టుకుపోయిన రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామ శివారులో భారీ వరద ఉద్రిక్తతకు రహదారి కొట్టుకుపోయింది. సదాశివపేట, టేకులపల్లి, అనంతసాగర్ మోమిన్ పేట్ వైపు రాకపోకలు నిలిచాయి.విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు సైదాపూర్ శివారులోని రహదారి స్థానిక నాయకులతో కలసి ప్రస్తుత పరిస్థిని పరిశీలించారు.యుద్ధ ప్రాతిపదికన కొట్టుకుపోయిన రోడ్డు మరమ్మతులు చేయాలి. కొండాపూర్ MRO అశోక్‌కు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అందజేశారు. సైదాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు కోరారు.వాతావరణ శాఖ తీవ్ర వర్షాలు ఉంటాయని హెచ్చరించిన ప్రభుత్వం అప్రమత్తంగా లేదు.ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించాలని తెలిపారు. నిర్లక్ష్యం చేయకుండా, సైదాపూర్ గ్రామ శివారులో కొట్టుకుపోయిన రోడ్డును ప్రజలను ఇబ్బందులు లేకుండా వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలి. **40 ఎకరాల్లో పంట నష్టం. ఎమ్మెల్యేను కలసిన రైతులు.**సైదాపూర్ గ్రామ శివారులోని రోడ్డు కొట్టుకుపోవడంతో చుట్టుపక్కల ఉన్న 40 ఎకరాలు వరి ,పత్తి పంటలు నష్టపోయాయని ఎమ్మెల్యే దృష్టికీ తీసుకొచ్చారు.భారీ వర్షాలతో 40 ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్ చేశారు.రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని ప్రభుత్వానికి హితవు పలికారు.తక్షణమే పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.పంట నష్టపోయిన రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారికి ధైర్యాన్ని చెప్పారు.



## మహిళా గ్రామైక్య సంఘాలకు 'స్టీల్ బ్యాంక్' వితరణ...







**హుజూరాబాద్,సెప్టెంబర్(27పీసీడబ్ల్యూ న్యూస్):** సైదాపూర్ మండలంలోని సంతోషిమాత మండల సమాఖ్య పరిధిలోని 35 గ్రామ సంఘాల మహిళలకు ప్రముఖ దాతృత్వ సంస్థ పొన్నం సత్తయ్య గౌడ్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా 'స్టీల్ బ్యాంక్'ను పంపిణీ చేశారు. బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి, కీ.శే. పొన్నం సత్తయ్య జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.సొసైటీ ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి తల్లి పొన్నం మల్లమ్మ, సతీమణి మంజుల చేతుల మీదుగా మహిళా గ్రామైక్య సంఘాలకు 'స్టీల్ బ్యాంక్' వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొంత సుధాకర్, డిపిఎం సతీష్, ఏపీఎం చెన్నవేని తిరుపతి, మంత్రి పిఏ వెన్నం మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ న్యాడండ్ల రాజ్ కుమార్, ఏఎంసి డైరెక్టర్ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, ఉసకోయిల ధనలక్ష్మి రాఘవులు, కొమురయ్య, యూత్ నాయకులు సాయి, అనిల్, మండల సమాఖ్య ప్రతినిధులు సంధ్యారాణి, కావ్య, సెర్ప్ సిసిలు దేవేందర్, అనపురం రమేశ్, తిరుపతి, పర్శరాములు, రమేశ్, శ్రీకాంత్, పద్మ, సి.ఓ. కిషోర్, అకౌంటెంట్ గీత, అటెండర్ వెంకటేష్, వి.ఓ.ఏ.ల ప్రతినిధులు, వి.ఓ.ఏ.లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర థియేటర్ ఇప్పుడు శ్రీ వెంకటేశ్వర ఆర్ సినిమాస్ పేరుతో పునఃప్రారంభం

**ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి జైపాల్ రెడ్డి**

**ప్రత్యేక అతిథిగా పాల్గొన్న మాదిరి పృథ్విరజ్**






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు పట్టణంలో గల వెంకటేశ్వర కాలనీలో 1977లో నిర్మించబడిన శ్రీ వెంకటేశ్వర థియేటర్ ఆధునికరణ పూర్తి చేసుకుని, ఆధునిక సౌకర్యాలతో, హంగులతో, కొత్త రూపంలో ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఆధునిక సౌకర్యాలతో థియేటర్ ప్రేక్షకులకు అద్భుతమైన సినీ వినీలా ఆకాశంలో విహరిస్తున్న అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మాజీ జడ్పిటిసి జైపాల్ శుభారంభం చేయగా, ప్రత్యేక అతిథిగా మాదిరి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతం వెనుక ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు మానసిక ఉల్లాసాన్ని అందించడంలో భాగంగా వినోదం, సాంస్కృతిక అభివృద్ధి కలగజేయడంలో థియేటర్ పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతాప్ గౌడ్, ప్రవీణ్, రాజ్ గోపాల్, కెపీఎం, మల్లేష్, లక్ష్మణ్, సన్నీ, శ్రీనివాస్, అంబరీష్,తదితరులు పాల్గొన్నారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకల కార్యక్రమం

**పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్.**






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శనివారం నాడు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ డివిజన్ పరిధిలోని RTC బస్టాండ్ వద్ద గల శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ కొండా బాపూజీ గారి విగ్రహానికి పూలమాలలు సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ నాయకుడు, నిరంకుశ నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా గళమెత్తిన తెలంగాణ యోధుడు మన కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తుచేశారు.వారి జయంతి సందర్భంగా మనమంతా ఆ మహానుభావుడిని తప్పక స్మరించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా పటాన్చెరు పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షులు నాగరాజు యాదవ్, పలువురు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మైనారిటీ గురుకులో 9వ తరగతికి చెందిన కరిష్మాకు రాష్ట్రస్థాయి వుషు ఛాంపియన్ షిప్ లో రజిత పతకాన్ని గెలుపు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కరిష్మా ఈ నెల 25న మహబూబాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి వుషు ఛాంపియన్ షిప్ లో పాల్గొని యు17-70 కిలోల బరువు కేటగిరీ వుషు ఛాంపియన్షిప్ లో రజిత పతకాన్ని గెలుచుకుందని మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ యం.డి.నీలు తెలియజేశారు. ఇందుకు గాను బెల్లంపల్లి మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయురాలు, విద్యార్థినిలు కరిష్మాను అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యం.డి.నీలు మాట్లాడుతూ ఇందుకు శిక్షణను ఇచ్చిన కరాటే మాస్టార్ అంబాల శిరీషను అభినందించిన్నాను అని అన్నారు. రాష్ట్రస్థాయిలో రజిత పతకం సాధించడం సంతోషంగాను, గర్వంగాను ఉందని అన్నారు. మైనార్టీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కేవలం చదువులే కాక క్రీడారంగంలో కూడా ముందు ఉండడం అవసరమని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు శారీరక మానసిక ఉల్లాసాన్ని కల్పించడం అందుకు క్రీడా ఒక మార్గమని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లాలంటే స్పోర్ట్స్ కోటాలో ఎన్నో మార్గాలు ఉన్నాయని తెలిపారు.

## బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్ పంపిణీ

**లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్**





**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం రోజున బెల్లంపల్లి పట్టణం, మండల సంబంధించిన కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ 77 మంది లబ్ధిదారులకు 77,08,932 రూపాయల విలువగల చెక్కులకు సంబంధిత అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు అండగా కాంగ్రెస్ పనిచేస్తుందని కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం అని అన్నారు. పేదింటి ఆడపడుచుల వివాహాలకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు వెన్నంటి నిలుస్తాయని అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతూ అందిస్తామని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని 24, 25 వార్డులకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను బెల్లంపల్లి ఎమ్మెల్యే అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను కచ్చితంగా అందజేస్తాం. బడుగు బలహీన వర్గాల కలల ఇంటిని నిజం చేయడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ గారు, మాజీ కౌన్సిలర్లు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాసమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యేతో కలసి పని చేస్తాం

- త్వరలో చిట్కుల్, ముత్తంగి ముంపు సమస్య పరిష్కారానికి కృషి.
- వరద సమస్యకు శాశ్వత పరిష్కారం.
- ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది.
- ఇప్పటికే కాలనీ వాసులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ.
- చిట్కుల్‌లో ముంపు కాలనీల పరిశీలన.
- మెదక్ ఎంపీ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో వరదనీటితో ముంపుకు గురవుతున్న పలు కాలనీలకు కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.శనివారం చిట్కుల్ లోని ముంపు కాలనీలలో పర్యటించి ముంపు సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. గత మూడేండ్లుగా వరద ముంపు కు గురవుతూ వర్ష కాలం వస్తుందంటే తీవ్ర భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కాలనీవాసుల సమస్య విన్న నీలం మధు త్వరలో యుద్ధ ప్రతిపాదికన సమస్య పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికె పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముంపు కాలనీలలో పర్యటించి వరదనీటి సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. వరదనీటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఇప్పటికే కాలువ పనులకు సంబంధించిన అంచనా పూర్తయిందని త్వరలోనే పనులు మొదలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా పనిచేస్తుందని, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తో కలిసి ఈ కాలనీల వరద సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులకు, ప్రజా సమస్యలకు సంబంధించి తన సంపూర్ణ సహకారం ఉంటుందని కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీవాసులు, మున్సిపల్ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఘనంగా భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషన్ హబ్ సెంటర్, మహనీయుల విగ్రహాల వద్ద సర్దార్ భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక అధ్యక్ష కార్యదర్శులు గోడిసెల శ్రీహరి, రంగ ప్రశాంత్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన విప్లవవీరుడు భగత్ సింగ్ పంజాబ్‌లోని బంగా గ్రామంలో జన్మించారని ఆయన ధైర్యసాహసాలు, త్యాగం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను త్యాగం చేసినందున వీరుడు భాగస్తుందని అన్నారు. అతని ధైర్యం, జాతీయవాదం, దేశభక్తి భారతదేశంలోని అనేక మందికి నిత్య స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.భగత్ సింగ్ 23 ఏళ్ల వయసులో బ్రిటిష్ వారిచే ఉరితీయబడ్డారని, అతను బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడటానికి హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ లో చేరి, సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీపై బాంబు దాడి వంటి విప్లవాత్మక చర్యలలో పాల్గొని, భారత స్వాతంత్ర్య పోరాటంలో అతని త్యాగం వలన అతను "షహీద్ భగత్ సింగ్" గా పరిగణించబడ్డారని అన్నారు. భగత్ సింగ్, చిన్న వయసులోనే భారత స్వాతంత్ర్య ఉద్యమం వైపు ఆకర్షితుడై మహాత్మా గాంధీ సహాయ నిరాకరణ ఉద్యమానికి మద్దతు ఇచ్చారని అన్నారు. 1928 వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశంలోని రాజకీయ పరిస్థితులను తెలుసుకోవటానికి సైమన్ కమిషన్ ను ఏర్పాటు చేసారని, ఇండియా కు చెందిన కొన్ని రాజకీయ పార్టీలు సైమన్ కమిషన్ ను బహిష్కరించాయి. ఎందుకంటే ఈ కమిషన్ లో భారతదేశానికి చెందిన వారు లేరని అక్టోబర్ 30 1928 వ సంవత్సరంలో సైమన్ కమిషన్ లాహోర్ కి వెళ్ళినప్పుడు లాల లజపత్ రాయి కమిషన్ కి వ్యతిరేకంగా నిరసనలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పులే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ప్రచార కార్యదర్శి గోడిసెల చంద్రమౌళి, సహాయ కార్యదర్శులు అక్కు కృష్ణ, గోడిసెల స్వామి, ఉపాధ్యక్షులు అక్కు ఉమ, సంయుక్త కార్యదర్శి ఉండ్రాల రవి, సభ్యులు జంగం డాక్టర్, కుమార్ సుందరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమాత అమ్మవారి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు



**నల్లబెల్లి సెప్టెంబర్ 27, (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలం నారక్క పేట గ్రామంలో దుర్గ మాత అమ్మ వారికీ ఘనంగా పూజలు చేసి కోబ్బరి కాయలు కొట్టి ,పువ్వులతో అలంకరించి అమ్మవారికి వేడుకుంటూ గ్రామ ప్రజలు ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ అమ్మవారిని దర్శించుకున్న గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీపతి సుమన్ దంపతులు కుటుంబ సభ్యులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

**• జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. జీవితంలో అనేక గొప్ప కార్యక్రమాలు చేసి మనకు మార్గదర్శకంగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, దేశ స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో సైతం కొండా లక్ష్మణ్ బాపూజీ పాల్గొన్నారని, 3 గొప్ప ఉద్యమాలలో పాల్గొన్న గొప్ప చరిత్ర ఆయనకు ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం స్వరాష్ట్రంగా ఆవిర్భవించి ప్రగతిపయనంలో కొనసాగుతుండడంతో కొండా లక్ష్మణ్ బాపూజీ ఆత్మకు శాంతి చేకూరుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, వారు చేసిన పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను విజయవంతంగా అమలుచేయాలని అన్నారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, పద్మశాలి కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు చిలకమర్రి శ్రీనివాసబాబు, బొమ్మా రాజేశ్వరరావు, జిల్లా లక్ష్మినారాయణ, పెండెం జనార్ధన్, వెలిగేటి చంద్రమోహన్, బండారు శ్రీను, దుస్సా సత్యనారాయణ, కోరుపల్లి సత్యనారాయణ, పులిపాటి సంపత్ కుమార్, చందా వీరభద్రం, గడ్డ సునీత, వింజమూరి సంధ్యారాణి, గజ్జెల్లి వెంకన్న, తాటి వెంకటేశ్వర్లు, లింగనబోయిన పుల్లారావు, మోడెపల్లి కృష్ణమాచారి, కత్తి నెహ్రూ గౌడ్, పెళ్లూరి విజయ్ కుమార్, కమర్తపు గోపాలరావు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూస్వాముల పెత్తందార్ల ఆగడాలను అరికట్టడానికి అంబేద్కర్ సంఘాలు బలోపేతం చేయాలి

**• మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్**





**చిట్యాల, సెప్టెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ అంబేద్కర్ సంఘం 49 వ దినోత్సవాన్ని పూరస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిది దొడ్డి కిష్టయ్య మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం 1033/77 వ్యవస్థాపకులు జె బి రాజు గారు రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని నాటి నుంచి 48 సంవత్సరాలు పూర్తి చేసుకొని నేడు49వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనగారిన వర్గాల అభివృద్ధికి పాటుపడడమే కాకుండా భారత రాజ్యాంగాం ద్వారా ప్రపంచ మేధావి అయినా డాక్టర్ బాబా డాక్టర్ అంబేద్కర్ గారు రాజ్యాంగంలో హక్కులు18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కుల మతాలకు ఆతీతంగా ఓటు హక్కు కల్పించారని స్వేచ్ఛ సమానత్వంతో కలిసి ఉండాలని తెలిపారు. అగ్రవర్ణాల భూస్వాముల పెత్తందార్ల ఆగడాలను అరికట్టడానికి గ్రామాలలో అంబేద్కర్ సంఘాలను బలోపేతం చేసి అంబేద్కర్ ఆశయాలాను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సాంస్కృతిక కార్యదర్శి దాసారపు నరేష్ నాయకులు అంబేద్కర్ వాదులు గడ్డం సదానందం పర్లపల్లి కుమార్ అంబాల రాజు పాముకుంట్ల చందర్ మైదం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమర యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయమైన సామాజిక సాధనకు పోరాడాలి

**• బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు**



**వరంగల్, సెప్టెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయమైన సామాజిక తెలంగాణ సాధన కోసం ఐక్యంగా పోరాడాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం,నిజాం నిరంకుశ పాలన అంతం కోసం , ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సమరాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ నిర్వహించిన పాత్ర సువర్ణాక్షాలతో లిఖించదగినదన్నారు. బాపూజీ 110 వ జయంతి సందర్భంగా వరంగల్ కొత్తవాడలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు ప్రసంగిస్తూ 1915 సెప్టెంబర్ 27న ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో చేనేత కుటుంబంలో జన్మించిన కొండా లక్ష్మణ్ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉన్నత విద్యను అభ్యసించి నిస్వార్ధంగా ప్రజాసేవ చేయడమే ధ్యేయంగా జీవితాంతం కృషి చేశారన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక రాష్ట్రమే శరణ్యమని భావించి అందుకోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేసి ఉద్యమించిన మహోన్నత నాయకుడని కొనియాడారు. కొన ఊపిరి ఉన్నంతవరకు బడుగు బలహీన వర్గాల సంక్షేమ కోసం సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడన్నారు. కుల వివక్ష పోవాలని, సామాజిక న్యాయం జరగాలని , దోపిడీ అవినీతి లేని సమ సమాజనిర్మాణం కావాలని కలలు కన్న బాపూజీ ఆశయాల సాధనకు, సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం పోరాడటమే వారికి ఘనమైన నివాళులు కాగలవన్నారు. కార్యక్రమంలో సామల రమేష్, ఆడెపు దేవేందర్,వొల్లాల కిషోర్, పెండ్యాల రాజేంద్రచారి ,ఎండి జహంగీర్ ,ఎస్.కె. హఫీజ్‌లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు సుంకి సందీప్

**42 శాతం రిజర్వేషన్లు అన్ని రాజకీయ పార్టీలు అమలు చేయాలి**

**బీసీల రాజ్యాధికారానికే అడుగులు వేద్దాం**



**హైదరాబాద్ సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలుకు ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సుంకి సందీప్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ తీసుకున్న గొప్ప నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఆలస్యంగా అయినా రాష్ట్రంలో ఉన్న 2 కోట్ల మంది బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇది బీసీల విజయమని అన్ని పార్టీలు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని, బీసీల రాజ్యాధికారానికై అడుగులు, ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీల నాయకులు తీసుకోలేని నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నాడని తెలంగాణ చరిత్రలోనే కుల గణన చేపట్టిన కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని ఎంతమంది అడ్డంకులు సృష్టించిన 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి బీసీ సంఘాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని సుంకి సందీప్ అన్నారు. జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య కలలు కన్నా బీసీల రాజ్యం రావాలని, బీసీల అభివృద్ధికై ఎంతో కృషిచేసిన ఆర్. కృష్ణయ్య 42% రిజర్వేషన్ అమలు కై ముఖ్యమంత్రితో ఎన్నో దఫాలు చర్చలు జరిపి రిజర్వేషన్ అమలు కై కీలక భూమిక పోషించిన ఆర్ కృష్ణయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

# తెలంగాణ సాంప్రదాయ పూల పండుగ 'బతుకమ్మ':ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా 7వ రోజు 'వేపాకుల బతుకమ్మ' వేడుకలు**





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ సాంప్రదాయ పూల పండుగ 'బతుకమ్మ' అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో 7వ రోజు 'వేపాకుల బతుకమ్మ' వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వేపాకుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు, చిన్నారులు చేస్తున్న నృత్యాలలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ బానోత్ చంద్రావతి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు లు పాల్గొని వారికి మద్దతుగా బతుకమ్మ చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ నృత్యం చేసి వారిని ఆనందింపజేశారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న మహిళలు, యువతులు, చిన్నారులు అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు బిచ్చాల తిరుమలరావు, పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, బెల్లం ఉమా, వాచేపల్లి లక్ష్మారెడ్డి, ముదిగొండ మండల పార్టీ కార్యదర్శి గడ్డం వెంకట్, కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, రుద్రగాని శ్రీదేవి, నాయకులు రెడ్డిమల్ల సత్యనారాయణ రెడ్డి, బుర్రి వెంకట, సద్దాం షేక్, బిక్షం, శంకర్, వెంకట్, కోడిరెక్క ఫ్రాన్సిస్, పిట్టల తిరుమల్, షారుక్ అరాఫత్, వాసిరెడ్డి భారతీ, కోడె బాబు, గురుమూర్తి, ధనియాకుల వీరస్వామి, నాగరాజు, నెమలి కిషోర్, ఉద్యమకారులు పగడాల నరేందర్, నెమలికొండ వంశీ, మద్దెల విజయ్, ఈధుల రాజేష్, దరిపెల్లి వీరబాబు, కుమారీ, రమాదేవి, కోటేష్ , నాగేశ్వరరావు, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మార్గదర్శకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

**• మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ • తెలంగాణ భవన్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి మార్గదర్శకుడిగా నిలిచిన స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ లు అన్నారు. ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను గుర్తు చేసుకున్నారు. బాపూజీ పదవిని త్యాగం చేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన తొలి నాయకుడన్నారు. ఆయన జీవితం ప్రజాస్వామ్యానికి, నైతికతకు, ప్రజల హక్కుల సాధనకు నిలువెత్తు సాక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు బెల్లం వేణుగోపాల్, భాషబోయిన వీరన్న, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, ఉద్యమకారులు పగడాల నరేందర్, నెమలికొండ వంశీ, షేక్ నాగుల్ మీరా, ఈధుల రాజేష్, బెల్లంకొండ గోపి, మహమ్మద్ రఫీ, చీకటి రాంబాబు, యలమద్ది రవి, షేక్ చాంద్ పాషా, పోలెపొంగు వెంకట్, పిట్టల తిరుమల్, వీరేందర్ గౌడ్, ఆరెంపుల వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా నవరాత్రుల్లో భాగంగా పల్లకి సేవ

**గంగాధర సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ చౌరస్తాలో దుర్గా నవరాత్రుల్లో భాగంగా దుర్గామాతను పల్లకి సేవలో పల్లకిలో ఊరేగింపు చేయడం జరిగింది. భజనలు చేసుకుంటూ నృత్యాలు చేసుకుంటూ అంగరంగ వైభవంగా జరిపినారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.



# జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు: జిల్లా కలెక్టర్ సి నారాయ రెడ్డి



**రంగారెడ్డి,సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మహిళా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎంపిపి. స్థానాల కొరకు ఎస్.టి,ఎస్.సి బి.సి., జనరల్ రిజర్వేషన్లకు సంబంధించి మహిళా రిజర్వేషన్ కొరకు లాటరీ పద్ధతిన కేటాయింపు నిర్వహించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్లు, బి.సి. డెడికేషన్ కమిటీ నివేదిక ప్రకారం బి.సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగిందని తెలిపారు. జెడ్.పి.టి.సి. కొరకు 3 ఎస్. టి., 4 ఎస్. సి., 9 బి. సి., 5 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 9 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎం. పి. పి. కొరకు 3 ఎస్. టి., 4 ఎస్. సి., 9 బి. సి., 5 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 9 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ల రెన్యువల్ అంటే వర్కింగ్ జర్నలిస్టులను అవమానించడమే..

## మధ్యతరహా, చిన్న పత్రికలు, ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతున్న ఆదుకొని ప్రభుత్వాలు

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్

**హన్మకొండ సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇతర సౌకర్యాలు ఏవి ఇవ్వకుండా తాత్సారం చేస్తూ ఉదాసీనంగా వ్యవహరిస్తుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా వర్కింగ్ జర్నలిస్టుగా ఉన్నవారికి అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, రైల్వే పాసులు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పత్రికళకు న్యాయంగా ఇవ్వవలసిన అర్హతకు తగ్గట్టు ప్రోత్సాహం ఇవ్వడంలో పూర్తిగా విఫలమవుతోందని గత మూడు సంవత్సరాల క్రితం నుంచి జర్నలిస్టులు పత్రికా సంస్థలు యాజమాన్యాలు మధ్య తరహా చిన్న పత్రికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నయని కొత్త అక్రిడేషన్లు లేక పత్రికలలో నడపడం చాలా క్లిష్టమైన సమస్యగా తయారైందని అక్రిడేషన్లు లేకపోవడం వల్ల కొత్తగా చేరిన జర్నలిస్టులు గుర్తింపు లేక ఏ విధమైన ప్రభుత్వ సంక్షేమం అందగా కనీసం ప్రభుత్వ గుర్తింపు లేక గతంలో అక్రిడేషన్లు ఉన్నవారే గత మూడు సంవత్సరాల నుంచి మూడు నెలలు ఆరు నెలలు దాన్ని తొలగించు కుంటూ కాలం గడుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం మీడియా స్వేచ్ఛను హరించడమే కాకుండా పని చేస్తున్న జర్నలిస్టులను చేయ నీయకుండా నివారిస్తుందని ప్రస్తుతం వర్కింగ్ జర్నలిస్టులు ఎక్కువమంది అక్రిడేషన్ లేక



అవస్థలు పడుతున్నారని దీనిని ప్రభుత్వాలు, మీడియా అకాడమీ గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాదిన్నర కాలం నుండి క్రొత్త విధి విధానాలు రూప కల్పన చేశామని త్వరలో వాటిని ఆన్లైన్ ద్వారా నిబంధనల మేరకు దరఖాస్తులు స్వీకరించి కొత్త అక్రిడేషన్లు అందజేస్తామని చెబుతూనే ఇరవై ఒక్క నెలలుగా గతంలో మంజూరీ చేసిన జర్నలిస్టులను మళ్లీమళ్లీ రెన్యువల్ చేయడం వల్ల కొత్తగా చేరిన వారు అవకాశం దక్కక తీవ్ర ఆందోళన గురవుతున్నారు. అసలు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర స్థాయిలో నిర్ణయం తీసుకొని జిల్లా స్థాయిలో అక్రిడేషన్ కమిటీలను నియమించి కొత్తగా వస్తున్న వారికి వెంటనే అక్రిడేషన్లు అందజేసి వర్కింగ్ జర్నలిస్టుగా ఎవరున్నారు ? ఎక్కడ పనిచేస్తున్నారు. వారి సామర్థ్యం ఏంటి అలాగే ఒక నిర్దిష్ట పద్ధతి ద్వారా పెద్ద మధ్యతరహా చిన్న పత్రికలకు వెంటనే అక్రిడేషన్లు అందించి మిగతా సంక్షేమం అభివృద్ధి దిశగా జర్నలిస్టులను ప్రోత్సహించాలని లేనట్లయితే సమాజాన్ని తట్టి లేపే నాలుగవ స్తంభం నైతిక ధైర్యం కోల్పోతుందని ఇది ప్రజాస్వామ్యానికి సమాజ మేల్కొలుపుకు గొడ్డలి పెట్టు అవుతుందని అన్నారు. మీడియా అకాడమీ పత్రికలన్నిటికీ పెద్దదిక్కుగా ఉండి సమస్యల పరిష్కారం కోసం మధ్యతరహా చిన్న పత్రికలు నిలదొక్కుకు నేందుకు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రోత్సాహకాలు పత్రిక స్వేచ్ఛ పత్రిక నైతిక విలువలు పెంపొందించు కునేందుకు పెద్దదిక్కుగా ఉండి ప్రజాస్వామ్యానికి దిక్సూచిగా నిలబడాల్సిన వ్యవస్థ అని అన్నారు. వెంటనే ప్రభుత్వం ద్వారా చర్చలు జరిపి కొత్త అక్రిడేషన్లు ఇప్పించడంలో ప్రధాన పాత్ర పోషించి అందరికీ న్యాయం జరిగేలా పెద్దన్న పాత్ర పోషించాలనీ తద్వారా అధికారంలో ఎవరున్నా మీడియా అకాడమీ స్వతంత్ర వ్యవస్థగా పత్రిక స్వేచ్ఛను సమాజ మార్పును కోరుకునే విధంగా ముందుకు సాగాలని అప్పుడే మీడియా మనగలుగుతుందని లేకపోతే ఎవరు అధికారంలో ఉంటే వారి ఆధిపత్యం చెలాయించు కుంటూ పోతే ఇక ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభమైన మీడియా మనగలగలేదని దీనిని ప్రజా పాలన ప్రభుత్వం, మీడియా అకాడమీ, గుర్తింపు పొందిన మూడు యూనియన్ ల నాయకులు గుర్తుంచుకొని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని అన్నారు.

# కలెక్టరేట్‌లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి



## వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**హన్మకొండ సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన ప్రముఖ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య. ఈ సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన ఆచార్య కొండా లక్ష్మణ్



బాపూజీ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. స్వాతంత్ర్య, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తి దాయకమన్నారు. దేశానికి బాపూజీ మహాత్మా గాంధీ అని, తెలంగాణ కు బాపూజీ కొండా లక్ష్మణ్ అని పేర్కొన్నారు. ఎన్నో దశాబ్దాల తరువాత బీసీ కుల గణనకు రాష్ట్రంలో నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆమోదించి ందన్నారు. బీసీ లకు ప్రభుత్వం ఎలాంటి ఉందని, ప్రభుత్వానికి అండగా బీసీలు అండగా నిలవాలని పేర్కొన్నారు. బీసి భవన్, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు ప్రతిపాదనలిస్తే ఎమ్మెల్యే తో కలిసి వాటి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ స్వామి, ఇతర శాఖల అధికారులతో పాటు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చంద మల్లయ్య, నాయకులు గడ్డం కేశవమూర్తి, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

# పువ్వులని దేవతలుగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ: కలెక్టర్ స్నేహ శబరీష్








**హన్మకొండ సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు శనివారం సాయంత్రం అత్యంత వైభవోపేతంగా జరిగాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఉద్యోగినులు పెద్ద సంఖ్య లో తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను తీసుకొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు అత్యంత వేడుకగా మహిళల ఆట పాటలతో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే లా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు హాజరైనారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దేవీ నవ రాత్రుల్లో భాగంగా మహిళ లను శక్తి రూపంగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదని, పువ్వులని దేవుళ్ళుగా పూజించే పండుగ ప్రపంచంలో ఒక బతుకమ్మ పండుగ మాత్రమే అని పేర్కొన్నారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషాన్ని ఇస్తున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా లోని ఉద్యోగులందరికీ వారి కుటుంబ సభ్యులకు మరియు జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ మాట్లాడుతూ మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని పేర్కొంటూ ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మ వేడుకలతో పాటు అన్ని పండుగలను ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్లో ఘనంగా నిర్వహిస్తున్నామ ని అందుకు సహకరిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు మరియు ఉద్యోగులకు ఉద్యోగ సంఘాల జేఏసీ పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొంటూ, జిల్లాలోని ఉద్యోగులందరం జిల్లా కలెక్టర్ మార్గ దర్శకత్వంలో జిల్లాను అభివృద్ధిలో అగ్ర స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారూ.గెజిటెడ్ అధికా రుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకవరపు శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాల ను తెలిపే పండుగ బతుకమ్మ అని పేర్కొంటూ హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలను జరపడం ఆనవాయితీగా వస్తున్నదని బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగినులకు వారి కుటుంబ సభ్యులకు జిల్లా అధికారులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్య నాయక్, జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు బైరీ సోమయ్య,డాక్టర్ ప్రవీణ్, పుల్లూరు వేణుగోపాల్, పనికెల రాజేష్, శ్యామ్ సుందర్, మాధవ రెడ్డి, వాసం శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, బోనాల మాధవి, మల్లారం అరుణ, పావని, జ్యోత్స్న, రజిత, సరస్వతి, శ్రీలత, రాజమణి, యమున, ఇందిరా ప్రియ దర్శిని, విజయ లక్ష్మీ, కత్తి రమేష్, రాము నాయక్, లక్ష్మి ప్రసాద్, రాజీవ్, అనూప్ ప్రణయ్, పృథ్వి, నిఖిల్ , అనిల్ రెడ్డి, రాజమణి, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇంటర్న్ షిప్




**హన్మకొండ సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యు న్యూస్):** గీసుకొండ మండలంలోని వంచనగిరి గ్రామంలో గల మోడల్ పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థులకు వృత్తి విద్య పై 10 రోజుల పాటు ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భయ్యా సునీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా సెలవులను పురస్కరించు కొని వృత్తి విద్య పట్ల అవగాహన కొరకు బ్యూటీ పార్లర్ లో ఇంటర్ షిప్ నిర్వహించినట్లు తెలిపారు. చదువుతో పాటు సెలవు దినాలలో ప్రత్యేక శిక్షణ తీసుకోవడం ద్వారా విద్యార్థులలో వృత్తి విద్యపై నైపుణ్యం మరింత పెంపొందించే అవకాశం ఉంటుందని, ఈ శిక్షణ ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యము వెలుగులోకి వస్తుందని అన్నారు. ఇందులో భాగం గానే విద్యార్థులకు పది రోజుల పాటు ఈ కోర్సులో మెలకువలు అందించినట్లు తెలిపారు. ఈ శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వబడతా యని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ మాదాసి శ్రీదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళ మెడలో గోల్డ్ చైన్ చోరి





**హన్మకొండ సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యు న్యూస్):** శనివారం ఉదయం 8 గంటల ప్రాంతంలో యినిమిండ్ల సరస్వతి 63 సంవత్సరాల వృద్ధురాలు తన కుమారుడు రంజిత్ ఎక్సైజ్ కాలనీలో కిరాణం షాప్ నడిపుచుండగా షాపు కి వెళ్లిన సమయంలో వృద్ధురాలు ఒక్కరే ఇంట్లో పని చేసుకొనుచుండగా ఎవరో తెలియని వ్యక్తి వచ్చి మా కాలనీకి చెందిన కొమురయ్య పుట్టినరోజు సందర్భంగా గిఫ్టులు ఇవ్వమని చెప్పినాడు. అని చెప్పి ఒక గిఫ్ట్ నా కొడుకు రంజిత్ కు ఇవ్వమని చెప్పి ఒక స్టీల్ టిఫిన్ డబ్బా ఇచ్చి నన్ను మంచి నీళ్లు అడిగి త్రాగినాడు. బయటకు వెళ్లి ఒక ఐదు నిమిషాలు ఆగి అదే వ్యక్తి వెనుక డోర్ నుంచి వచ్చి సౌండ్ చేయుచుండగా నేను కోతి వచ్చింది అనుకున్నాను. కానీ అట్టి వ్యక్తి మెస్ డోర్ ను గట్టిగా తోసి నా మెడలోని రెండున్నర తులాల బంగారు గొలుసు తాడు బలవంతంగా గుంజుకొని బండిమీద పారిపోయినాడు. అతను తెల్లని టీ షర్ట్ నలుపు రంగు షార్ట్ తలకు హెల్మెట్ ధరించినాడు. అని తెలిపింది. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా సుబేదారి ఇన్స్పెక్టర్ యం. రంజిత్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

# సర్పంచ్, ఎంపీటీసీ, వార్డులకు రిజర్వేషన్లు ఖరారు



**హన్మకొండ సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లా పరిధి లోని గ్రామ పంచాయతీల వారిగా సర్పంచ్, ఎంపీటీసీ, వార్డులకు రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అధికారులు ఖరారు చేశారు. జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో 12 మండలాలకు సంబంధించి 210 సర్పంచ్, 129 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి రిజర్వేషన్లు ప్రకటించి, ఇందులో మహిళా రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, ఆయా మండలాల ఎంపీడీవోల సమక్షంలో హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్ ఖరారు చేశారు. అదే విధంగా జిల్లాలో మొత్తం 1986 వార్డు స్థానాల రిజర్వేషన్లను ఎంపీడీవోలు తీశారు.

# అధునాతన సాంకేతిక కేంద్రాన్నీ ప్రారంభించిన ఎంపీ కావ్య



**హన్మకొండ సెప్టెంబర్ 27(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రభుత్వ ఐటీఐలో నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం ఉపాధి, శిక్షణ విభాగంలో భాగంగా కాజీపేట, హన్మకొండ, వరంగల్ లలో నిర్మించిన అధునాతన సాంకేతిక కేంద్రాన్ని స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐ లను పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఆధునికీ కరించి, విద్యార్థులకు ఉపాధి కల్పించే కోర్సులను అందించేందుకు ఆధునిక టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ) పూర్తి స్థాయిలో అందు బాటులోకి తీసుకు వచ్చిందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తు దిశగా ముందుకు సాగాలంటే స్కిల్ డెవలప్మెంట్ కీలకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మన దేశంలో మ్యాన్ పవర్ అధికంగా ఉండగా ఇతర దేశాల్లో కొరత ఉందని, నైపుణ్యాలు సాధించిన వారికి విదేశాల్లో విస్తృత అవకాశాలు లభిస్తున్నాయి అని ఎంపీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 65 ఏటీసీ సెంటర్లను ప్రారంభించామని ఎంపీ వివరించారు. 1959లో నిర్మితమైన ఐటీఐ భవనం శిథిలావస్థకు చేరుకుందని, త్వరలోనే కొత్త ఐటీఐ భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కళాశాల అవసరాలు, సౌకర్యాల కోసం ప్రతిపాదనలు ఇస్తే వాటి అభివృద్ధికి కృషి చేస్తానని డాక్టర్ కడియం కావ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు.